క్లుప్తంగా

వైభవంగా పల్లకీ సేవ



స్వామివారి పల్లకీ సేవలో భక్తులు

ఉవరకొండ రూరల్: మండలంలో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిలం నృసింహస్వామి పల్లకీ సేవ శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజల అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవ మూర్తులను పల్లకీలో కొలువుదీర్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో తిరుమల రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీటీని పరిరక్షించాలని ర్యాలీ



పాల్తూరులో ర్యాలీ చేస్తున్న కమిటీ సభ్యులు

విడపనకల్లు: పాల్తూరులో ఆర్డీటీని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాలు, సీడీసీ సభ్యులు, లబ్ధిదారులు శనివారం ర్యాలీ చేశారు. సర్పంచు బీవ్లారాణి, ఎంపీటీసీలు పాల్గొని మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆర్డీటీ ద్వారా ఎన్నో కుటుంబాలు లబ్ధి పొందాయన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను రెన్యూవల్ చేయాలని కోరారు. ఆర్డీటీ పరిరక్షణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, మారెశ్, సుంకన్న, సీడీసీలు, మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

మల్బరీ సాగుతో ఆదాయం

కుందుర్పి: మల్బరీ సాగుతో రైతులు ఆశించిన లాభాలు ఆర్జించొచ్చని పట్టు పరిశ్రమశాఖ శాస్త్రవేత్త మురళి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నిజవల్లిలో పట్టు రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పట్టు పురుగుల పెంపకం చేపట్టే షెడ్లను క్రిమి సంహారక ద్రావణంతో శుభ్రం చేసిన తర్వాత పురుగుల పెంపకం చేపట్టాలన్నారు. మండలంలో ఎక్కువ విస్తీర్ణంలో మల్బరీ సాగు చేశారన్నారు. కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి కుసుమ కుమారి, రైతులు పాల్గొన్నారు. ఏడాదిగా మల్బరీ సాగు చేసిన రైతులకు సబ్సిడీలు అందలేదని, సొంత డబ్బులతో రేరింగ్ షెడ్లు ఏర్పాటు చేసుకున్నా బిల్లులు అందలేదని రైతులు అధికారులను నిలదీశారు.

కేన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



అధికారులతో మాట్లాడుతున్న ఎన్‌సీడీసీడీ పీఓ నారాయణస్వామి

వజ్రకరూరు: కేన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎన్‌సీడీసీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి, ఆర్‌బీకేఎస్ జిల్లా కోఆర్డినేటర్ నారాయణస్వామి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులు, వార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది క్షేత్ర స్థాయిలో గడప గడపకూ వెళ్లి కేన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. కేన్సర్‌పై అపోహలు వీడాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హెల్త్‌కార్డుల్లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వైద్యాధికారి సర్దార్‌వలి, ఆరోగ్య విస్తరణ అధికారి గురుప్రసాద్, సూపర్‌వైజర్ నాగశంకర్, ఫార్మాసిస్టు రామ చంద్రనాయక్, ఎల్‌టీ లలిత పాల్గొన్నారు.

నిలకడగా నీటి మట్టం



నిండుగా ఉన్న పీఏబీఆర్ జలాశయం

కూడేరు: పీఏబీఆర్ డ్యాం (పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్)లోకి ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో కాస్త దగ్గరగా ఉండడంతో నీటి మట్టం నిలకడగా ఉంది. శనివారం నాటికి డ్యాంలో 4.587 టీఎంసీల నీరు నిలువ ఉన్నట్లు డ్యాం ఇరిగేషన్ అధికారులు తెలిపారు. డ్యాంలోకి ఇన్‌ఫ్లో తగ్గి పోయింది. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి హంద్రీ నీవా కాలువ ద్వారా 102 క్యూసెక్కులు, తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీ కెనాల్ ద్వారా 98 క్యూసెక్కులు చొప్పున నీరు వచ్చి చేరుతోంది. ఇంతకు ముందు 1600 క్యూసెక్కుల వరకు ఇన్‌ఫ్లో ఉంది. అనంత, సత్య సాయి, శ్రీరామరెడ్డి, ఉరవకొండ, కూడేరు ప్రాజెక్టులకు, నీటి ఆవిరి , లీకేజీల రూపంలో 130 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది.

సుఖ వ్యాధులపై అప్రమత్తత అవసరం

రాయదుర్గంటౌన్: హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయవ్యాధి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, ఆస్పత్రి హెడ్ నర్సు సునీత, బేబి తెలిపారు. శనివారం ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో ఐఈసీ ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్‌లో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్ అల్తాఫ్, టీబీ యూనిట్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, శశికళ, మ్యాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది నాగమణి పాల్గొన్నారు.

మేల్కోకపోతే తప్పదు ముప్పు

- విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం
- అవగాహన కల్పిస్తున్నా.. పట్టించుకోని వైనం
- రోగాలబారిన పడుతున్న జనం



ఉరవకొండలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు



ప్లాస్టిక్ సీసాల్లో నీరు పట్టుకుని మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ఉరవకొండ రూరల్: ప్లాస్టిక్ వినియోగం..ఆరోగ్యానికి హానికరం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నా జనంలో మార్పు రావడంలేదు. భవిష్యత్‌లో పలు రకాల రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పాతాల్లో మాత్రమే ప్లాస్టిక్ భూతం.. ఆరోగ్య కారకం అని చెప్పుకుంటున్నా.. ఎవరూ ఆచరించడంలేదు. ఉరవకొండ మండలంలో 41 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత, 14 ఉన్నత పాఠశాలలున్నాయి. కేజీబీవీ- 1, మోడల్ స్కూల్ -1 , బాల, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు- 2, ట్రైబల్ సంక్షేమ పాఠశాల - 1 చొప్పున ఉన్నాయి. వీటిలో సుమారు 14 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. విద్యార్థులు అధిక శాతం ప్లాస్టిక్ సీసాలను వాడుతున్నారు. మరి కొందరు శీతల పానీయాల సీసాలను కూడా వినియోగిస్తుండడం గమనార్హం. ప్లాస్టిక్ సీసాలను సంక్రమంగా కడగని కారణంగా వాటిలో ఫంగస్, బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడంపై దృష్టి పెట్టడం లేదు.

ఆర్వో ప్లాంట్లు ఉన్నా..

పాఠశాలలో ప్రభుత్వం ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసింది. అవి లేని చోట శుద్ధి చేసిన నీటిని అందుబాటులో ఉంచుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా విద్యార్థులతో ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవడంలేదు. పాఠశాలల్లో నాణ్యత ఉన్న స్టీల్ సీసాలను ఏర్పాటు చేస్తే విద్యార్థుల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు తరచూ వివిధ రకాల రుగ్మతలకు లోనవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి విద్యార్థులకు నాణ్యమైన స్టీల్ సీసాలను అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అనారోగ్య కారకం

ప్లాస్టిక్ వినియోగంతో విద్యార్థులు తరచూ వివిధ రకాల రుగ్మతలకు లోనయ్యే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండడం మంచిది. కేన్సర్, అతిసార, తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. – గంగాధర్, ఉరవకొండ ప్రభుత్వాస్పత్రి వైద్యులు

45 మంది రక్తదానం



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఆత్మకూరు వీధిలో మసీద్-ఏ-అహ్మద్ రజా కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. బళ్లారిలోని విజయనగర మెడికల్ కళాశాల వైద్య బృందంతో దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. మస్జిద్-ఏ-అహ్మద్ రజా కమిటీ అధ్యక్షుడు లడ్డు మహమ్మద్ షఫీ, ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రెడ్‌క్రాస్ సొసైటీ మెంబర్ వీరణ్ణ, మానవతా రక్తదాన సంస్థ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, కో కన్వీనర్ సలీమ్‌మాలిక్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికుడి మృతి



తిప్పేరుద్ర మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న శిల్ప తదితరులు

రాయదుర్గంటౌన్: మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు తిప్పేరుద్ర (40) అనారోగ్యంతో మృతి చెందాడు. బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పట్టణంలోని 19వ వార్డులోని స్వగృహంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్ శారదాదేవి, కోఆప్షన్ సభ్యుడు నజీర్, నిజాముద్దీన్, రామాంజనేయులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్ తదితరులు తిప్పేరుద్ర మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని 13 వార్డుకు చెందిన వన్నూరస్వామి (35) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ సుధీర్ తదితరులు వన్నూరస్వామి మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మారుతి, తిమ్మరాజు, రమేష్, గంగాదర్, చెర్లోపల్లి బయన్న పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యం



కళ్యాణదుర్గం, రాయదుర్గంలో నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులు

కళ్యాణదుర్గం రూరల్: సచివాలయ ఉద్యోగులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని సచివాయల ఉద్యోగులు మండిపడ్డారు. శనివారం పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయం ఎదుట సచివాలయ ఉద్యోగులు నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సచివాలయ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు.

రాయదుర్గంటౌన్: మున్సిపాలిటీలోని వార్డు సచివాలయ ఉద్యోగులు ఏపీ విలేజ్, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన తెలియజేశారు. వాట్సాప్ సరీస్, క్లస్టర్ మ్యాపింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. పట్టణంలోని 18 సచివాలయాల ఉద్యోగులు హాజరయ్యారు.

పార్టీ కోసం కష్టపడిన వారికి పట్టం

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ పట్టణ అనుబంధ సంఘాల కమిటీలను ప్రకటిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు అందించింది. బీసీ విభాగం కమిటీ పట్టణ అధ్యక్షుడిగా జోగి హనుమంతు, ఉపాధ్యక్షులుగా ఎర్రిస్వామి, ఆరె రాజశేఖర్, ప్రధాన కార్యదర్శులుగా చిన్న, మోహన్, మహేష్, తలారి రామకృష్ణ, కార్యదర్శులుగా నాగరాజు, చేజాల వెంకటేష్, గొల్ల శేఖర్, ఆటో అంజి, రాజేష్, ఈసీ సభ్యులు గోపాల్, ప్రకాష్, మస్తాన్, వీరేష్, మహేష్, ప్రసాద్ ఎంపికయ్యారు.

పట్టణ కల్చరల్ వింగ్ కమిటీ : అధ్యక్షులుగా జోగి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కపట్రాళ్ల బషీర్, లత్తవరం వెంకటేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులుగా సులోచనమ్మ, నిర్మలమ్మ, ప్రధాన కార్యదర్శులుగా రేణుక, నీలూరి రత్న, కణేకల్లు షాహెనాజ్, అరుణ, కార్యదర్శులుగా సరస్వతీ, నాగలక్ష్మి, చాముండీ, వెంకటమ్మ, తిరుమలజ్యోతి, ఈసీ సభ్యులు సావిత్రమ్మ, లక్ష్మి, శైలజ, సునీత, గౌరమ్మ, గాయత్రి ఎంపికయ్యారు.

బెళుగుప్ప: క్రిష్టియన్ మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడిగా హెచ్.పెద్దన్న, ఉపాధ్యక్షులుగా ఆటో నారాయ ణ, శంకరయ్య, జనరల్ సెక్రటరీలుగా ప్రసాద్, మారెప్ప, హెచ్.రామాంజనేయులు, సెక్రటరీలుగా కుల్లాయస్వామి, చిన్న వన్నూరస్వామి, మాదవ, వి.కుళ్లాయప్ప, హనుమంతరావ్, ఈసీ మెంబర్లుగా రాజేష్, నాగరాజు, ఓబుళేసు, తిమ్మరాజు, వనజ, సంతోష్, నగేంద్రను ప్రకటించారు. సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా నక్కలపల్లి ముత్యాలరెడ్డి , ఉపాధ్యక్షులుగా డి.తిప్పేస్వామి, ఈశ్వర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా వడ్డే పద్మనాభ, చంద్రారెడ్డి, కె.కేశవరెడ్డి, సెక్రటరీలుగా పెద్ద మారెప్ప, ఎర్రిస్వామి, క్రిష్ణానాయక్, పి.రమేష్, గోవిందు, కార్యవర్గ సభ్యులుగా ఎర్రిస్వామి, ఆంజనేయులు, క్రిష్ణమూర్తి, వన్నూరస్వామి, సురేష్, హరీష్, హనుమంతును ఎంపిక చేశారు.

విడపనకల్లు: దివ్యాంగుల, మహిళా విభాగం అనుబంధ కమిటీలను ప్రకటించారు. బీసీ సెల్ మండల అధ్యక్షులుగా పాలికి ప్రకాష్, ఉపాధ్యక్షులు నబీ రసూల్, లింగారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా హనుమంతు, కొత్తపల్లి చంద్ర, నాగరాజు, మానిక్యప్ప, సెక్రటరీలుగా గౌరవ రమేష్, బి.రామాంజిని, వెంకటేశ్, వన్నూరుస్వామి, ప్రకాష్, ఈసీ మెంబర్లుగా వీరాశివారెడ్డి, నారాయణస్వామి, లక్ష్మన్న, రమేష్‌బాబు, నవీన్, ఏ.వన్నూరుస్వామి, డి.గురుస్వామిని నియమించారు.

మండల మహిళా విభాగం కమిటీ: అధ్యక్షురాలుగా ఓబుళమ్మ, ఉపాధ్యక్షులుగా మహేశ్వరి,రాజమ్మ, జనరల్ సెక్రెటరీలుగా సుమబిందు, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, టి.లక్ష్మి,సెక్రటరీలుగా ఎల్లమ్మ,జ్యోతి, హేమలత, గౌతమి, నాగవేణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గంగ, తోటలక్ష్మి, కె.జయలక్ష్మి, బోగాల వరలక్ష్మి, అమని, భూలక్ష్మి, బి.లక్ష్మిలను నియమించారు.

మండల మైనార్టీ విభాగం కమిటీ: మండల అధ్యక్షులుగా కొలిమి వలీబాషా, వైస్ ప్రెసిడెంట్‌లుగా జీ షాషావలి, మహ్మద్‌వలి, జనరల్ సెక్రటరీలుగా గౌస్‌పీరా, జకీర్, గౌస్‌పీరా, హుస్సేన్, సెక్రటరీలుగా ఆయూబ్, వి.జితాన్ బాషా, మస్తాన్,రహీమ్, పామిడి వలి,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సలార్, సయ్యద్ తయూబ్ బాషా, ఉసేన్‌పీరా, బషీర్, రఫీక్, ముల్లా షెక్షావలి, మహబూబ్ పీరాలను ఎంపిక చేశారు.

రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వజ్రకరూరు: రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తూ నిలువునా మోసం చేస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు డిష్ సురేష్, రైతువిభాగం ప్రధాన కార్యదర్శి ముష్టూరు రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ నెల9న గుంతకలులో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నాయకత్వంలో రైతుల సమస్యలు- ఎరువులు సరఫరా అంశాలపై అన్నదాతపోరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అన్నదాత పోరులో భాగంగా రైతుల సమస్యలపై ఆర్డీఓను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉస్మాన్, జిల్లా నాయకుడు భరత్‌రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, ఎంపీటీసీ రామక్రిష్ణ, పార్టీ సీనియర్ నాయకులు వీరభద్ర గౌడ్, రఘుపతి, బెస్త ఆది తదితరులు పాల్గొన్నారు.

9న అన్నదాత పోరు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో ఈనెల 9న చేపట్టనున్న అన్నదాత పోరును విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు సుధీర్, గోళ్ల సూరి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రైతులకు యూరియా సరఫరా చేయడంలేదన్నారు. ఈనెల 9న సమన్వయకర్త తలారి రంగయ్య నాయకత్వంలో కళ్యాణదుర్గంలోని వాల్మీకి సర్కిల్ నుంచి రాలీగా వెళ్లి ఆర్డీఓకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. నియోజవర్గంలోని వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రిష్ణ, పార్టీ సీనియర్ నాయకులు వీరభద్ర గౌడ్, రఘుపతి, బెస్త ఆది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం,ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బొమ్మనహాళ్: ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈఓలు మల్లికార్జున, వీరన్న అన్నారు. శనివారం స్థానిక ఎమ్మార్సీలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు సాయిలీల, వాణీశ్రీ, ఉపాధ్యాయులు కాశీదాసు రాజు, పవన్‌లకు తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈఓలు మల్లికార్జున, వీరన్నలు సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ దాస్, సిబ్బంది మంజప్ప, అమరేష్, ఇస్మాయిల్, రామాంజనేయులు, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుందుర్పి: ఉత్తమ ఉపాధ్యాయుడు సూరీని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం సన్మానించారు. సన్మానించిన వారిలో సీనియర్ నాయకులు ముక్కుపాల్లు రవి, మందలపల్లి రమేష్, నవీన్, మూర్తి ఉపాధ్యాయులు రవి, చెన్నరాయప్ప, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు ఏఎస్ విజయ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు, సన్మానించారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటీషియన్సీస్ (సీఎస్‌సీ ఇండియా) సంస్థ రాష్ట్రంలో నలుగురిని ఉత్తమ గురువు అవార్డుకు ఎంపిక కాగా, అందులో విజయ్‌కుమార్ ఉన్నారు.

వజ్రకరూరు:కొనకొండ్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వేణుగోపాల్‌ను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శనివారం అభినందించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా హెచ్ఎం వేణుగోపాల్ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపికయ్యారు.



విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న అధ్యాపకులు



అవార్డు అందుకుంటున్న హెచ్ఎం వేణుగోపాల్

సంక్షిప్త సమాచారం

విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగింత

వజ్రకరూరు: అదృశ్యమైన విద్యార్థి మహేష్ నాయక్‌ను పోలీసులు అతని తల్లిదండ్రులకు అప్పగించారు. రాగులపాడు గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి మహేష్‌నాయక్ ఈనెల 4న రాత్రి భోజన సమయంలో కనిపించకుండా వెళ్లిపోయాడు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థి శనివారం మధ్యాహ్నం రాగులపాడు గురుకుల పాఠశాలకు చేరుకున్నాడు.

వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

రాయదుర్గంటౌన్: అమెరికా టారిఫ్ పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలియజేశారు. పట్టణంలోని వినాయక సర్కిల్‌లో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. సీపీఎం, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు మల్లికార్జున, నాగార్జున మాట్లాడారు. సీపీఎం నాయకులు నాగరాజు, మధు, తిమ్మరాజు, శివ, రమేష్, అంజి, నాగ, అశోక్, సీపీఐ నాయకులు దుర్గప్ప, రవి పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల

వజ్రకరూరు: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయినట్లు ఎంపీడీఓ శివాజీరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు.

ప్రతి రైతుకూ యూరియా అందిస్తాం

కళ్యాణదుర్గం రూరల్: ప్రతి రైతుకూ తప్పకుండా యూరియా సరఫరా చేస్తామని ఏడీఏ ఎల్లప్ప తెలిపారు. శనివారం పట్టణంలోని రేఖ ఫర్టిలైజర్, రాయల్ ఫర్టిలైజర్ షాపుల్లోని యూరియాను సరఫరా చేశారు. అధికారులు మాట్లాడుతూ రైతులు ఎవరూ అధైర్య పడొద్దని, కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో ఏఓ శ్రావణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

విడపనకల్లు: రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బోయ వెంక టేశులు, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, రామాంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కౌలు రైతు సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడారు. రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయక పోగా, రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. కౌలు రైతు సంఘం నాయకులు ఓబుళేసు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ఉరవకొండ రూరల్: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు రావని రాకెట్ల పీహెచ్సీ వైద్యురాలు పావని తెలిపారు. శనివారం రాకెట్ల గ్రామంలో డెంగీ ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. సీహెచ్‌వో నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, సూపర్ వైజర్లు శేఖర్, సర్పంచ్ శివమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగు ఏపీఎం బాధ్యతల స్వీకరణ

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో వెలుగు ఏపీఎంగా వీరనారప్ప శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏడాది కాలంగా కుందుర్పి ఏపీఎం హుసేన్ బ్రహ్మసముద్రం ఇన్‌చార్జ్ ఏపీఎంగా కొనసాగుతున్నారు. ఏపీఎం శింగనమల మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

నేడు మూతపడనున్న ఆలయ తలుపులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పరిధిలోని ఆలయాలను చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు మూసివేయనున్నట్లు అర్చకులు తెలిపారు.

ఆలయాల పాలక మండలి ప్రమాణ స్వీకారం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వరస్వామి, ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయాల నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించారు. దేవదాయశాఖ ఉరవకొండ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రాణి ఆధ్వర్యంలో సభ్యులతో ప్రమాణం చేయించారు. అనంతరం సభ్యులతో ఆలయ పాలక మండలి కమిటీ చైర్మన్లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జంబుకేశ్వరస్వామి ఆలయ పాలక మండలి చైర్మన్‌గా రేకులకుంట సత్యనారాయణ (లడ్డూ సూరి), సభ్యులుగా ఎం.లక్ష్మీదేవి, సుగాలి నాగమణిబాయి, భరద్వాజ శ్యామలి, బత్తల ఇందుమతి, రంగ కరిబసవ, కురుబ ప్రహ్లాద, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఆలయ అర్చకుడు రామకృష్ణస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయ పాలక మండలి చైర్మన్‌గా ఎస్.వెంకటేశులు, సభ్యులుగా కె.సుమలత, ఎం.రఘునందన్, కె.మంజుల, కంబ్లీ రాజశేఖర్, ఎస్.కరుణశ్రీ, వై.ప్రసాద్, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఆలయ అర్చకులు బాలమురళీకృష్ణ బట్టార్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో దేవదాయశాఖ సిబ్బంది జితేంద్ర, కిరణ్ పాల్గొన్నారు.

అంజన్నకు పూజలు

బొమ్మనహాళ్: నేమకల్లు ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, స్వామికి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పన చేశారు.

వృద్ధుడి ఆత్మహత్య

శెట్టూరు: ఒంటితనం భరించలేక కురుబ ఈశ్వరప్ప(65) అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ముద్దలాపురంలో చోటుచేసకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ఈశ్వరప్ప, అంజమ్మ దంపతులు 25 ఏళ్ల క్రితం విడిపోయారు. అప్పటి నుంచి అంజినమ్మ తన పుట్టినిల్లు మల్లాపురంలోనే ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటోంది. ఈశ్వరప్ప మాత్రం ఒంటరి జీవితం గుడుపుతూ వచ్చాడు. వయసు పైబడటం, సపర్యలు చేసేవారు లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి తోటలోకి వెళ్లి చింతచెట్టుకు ఉరి వేసుకున్నాడు. శనివారం ఉదయం తోటకు వెళ్లిన ఈశ్వరప్ప అన్న కోడలు కురుబ జ్యోతి గమనించింది. మృతుడి అన్న కురుబ గోవిందప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



కళ్యాణదుర్గంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంత్‌బాబు

డి హీరేహాళ్(రాయదుర్గం): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని డీ హీరేహాళ్ జెడ్పీటీసీ హసీనాబాను పేర్కొన్నారు. శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అమర్వాని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీటీసీ మాట్లాడారు. బాల్య వివాహాల నిషేధ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఎంఈఓ వేణుగోపాల్ మాట్లాడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి మాట్లాడారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు రహంతుల్లా, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్వేత, బాంమినీబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరవకొండ: బాలికల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉరవకొండ ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో హెల్త్, ఎడ్యుకేషన్, వెల్ బీయింగ్ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యం, పోషణ, విద్య, అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. అత్యవసర సేవలు 100, 104, 181, 1098 లకు కాల్ చేయవచ్చన్నారు. జిల్లా బాలల పరిరక్షణ సోషల్ వర్కర్ వెంకట్ కుమార్, సూపర్‌వైజర్ రాజేశ్వరి, కార్యకర్తలు శ్వేతనాగు, ధనలక్ష్మి, గాయత్రి, జ్యోతి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని ఆర్డీఓ వసంత్ బాబు తెలిపారు. శనివారం పట్టణంలోని కేజీబీవీలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఆర్డీఓ వసంత్‌బాబు మాట్లాడుతూ బాలికలు చదువుపై దృష్టి పెట్టాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేసుకోవడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీ, సీడీపీఓ లక్ష్మీప్రసన్న, ట్రైనీ ఎస్ఐ చైతన్య, అధికారులు చంద్రకళ, శాంతమణి, రాధమ్మ, నాగజ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.